**A** అడల్ట్స్ ఓన్లీ కథ!

''నీ అల్లరి మరీ ఎక్కువై తోంది. వీపు పగులు తుంది'' కఠినంగా చెప్పాలనుకుం ి. కానీ ఆ గొంతులో కఠినత్వం లేదు. ఫోన్లో నుంచే ఁ విషయాన్ని కనిపె ట్టాడు కిరణ్.

''మరేం చేయమంటావు? నిశ్శ సరస్సు లాంటి నా మన స్సులో నీ చిలిపి చూపుల రాయి ి ారి నాలో తాపాల వల యాలు సృష్టించావు. విరహాల వాకి ిలో నన్ను ఒంటరిగా నిలిపి అదేమంటే అల్లరంటున్నావు నీకిది న్యాయమా?'' దీనంగా అడిగాడు కిరణ్.


''ఫరవాలేదే అబ్బాయిగారికి కవితల కూడా వస్తున్నాయి!'' తీయగా నవ్వింది గీతాంజలి.

''నిన్ను చూస్తే అక్షరం ముక్కరాని వాడ కూడా అర్థంకాని భాషలో కవితలు రాయగలడు'' అవతల ఆమె ఫీలింగ్స్ ఎలా వ టాయా అని వూహిస్తూ ఫోన్లో చెప్పాడు.

ఈ మాటలకే కదా తను ఐసైపోతోంది! ిలు కిరణ్‌తో పరిచయం అయ్యాకే తను యింత అందగత్తె అని తెలిసిం ి తనకు.

''ఏమిటీ మాట్లాడవు?''

# విరహ గీతిక



రిసీవర్‌లో కిరణ్ గొంతు విని ''ఆ'' అం ూ తేరుకుంది.

''గీతా! ఈ విరహాగ్నిని భరించడం నా ి కాదు. నేను మాత్రం రాత్రికి నీ ఫ్లాట్‌కు వస్తున్నాను'' అంటూ ఫోన్ పెట్టేశాం కిరణ్.

గీతాంజలి రిసీవర్ అలాగే పట్టుకుని ఆల ిస్తూ వుండిపోయింది.

ఏమిటి తను! కిరణ్‌కి అనవసరంగా చను ్చి నెత్తికెక్కించుకుంటోందా? అతను రాత్రికి తన ఫ్లాట్‌కు వస్తానని అంత ధై ్యంతో చెబుతుంటే రావద్దని తనెం దుకు గట్టిగా చెప్పలేకపోతోంది?

రిసీవర్ పెట్టేసి మంచం మీద వాలింది.

భర్త శ్రీకాంత్ ఉద్యోగ నిమిత్తం దుబాయ్ ో వున్నాడు. ఆమె ఆ అపార్ట్ మెంట్ మూడో ఫ్లోర్‌లోని తన ఫ్లాట్‌లో ఒం రిగా వుంటోంది. ఆమెకు తోడుగా ఒక ముసలి పనిమనిషి మాత్రం వుంది.

గీతాంజలీ శ్రీకాంత్‌ల పెళ్లి జరిగి రెండు ంవత్సరాలు దాటింది. అప్పుడు శ్రీకాంత్ ఓ ప్రైవేటు కంపెనీలో జాబ్ చేస్తుం ాడు. అనుకోకుండా అతనికి దుబాయ్ వెళ్ళే అవకాశం వచ్చింది. అక్కడ వెళ్ళి రెండేళ్ళు కష్ట పడి వస్తే ఆ డబ్బుతో యిక్కడ ఏదన్నా బిజి ి మొద లుపెట్టి జీవితంలో సెటిల్ అయిపోవచ్చునని అతని ప్లాన్.

అందుకు గీతాంజలిని ఎలాగో ఒప్పించా గాడు. అయితే తాను వెళ్లిపోతే భార్యని ఎక్క వుంచాలీ అనే సమస్య వచ్చిప డింది. శ్రీకాంత్ తల్లిదండ్రులు పల్లెటూర్లో ్నారు. పట్నంలో పుట్టి పెరిగిన పోనీ పుట్టింట్లో వుండ గీతాంజలి అక్కడ వుండడా నికి ఇష్టపడలేదు.

**యం.డి.యస్దానె**

మంటే ''పెళ్లి అయ్యాక కూడా పుట్టింట్లో ంటే మనకు విలువ వుండదు'' అంది.

సరేనని ఓ ఫ్లాట్‌ను అద్దెకు తీసుకుని ఒక మ్మకమైన పనిమనిషిని భార్యకు తోడుగా పెట్టి శ్రీకాంత్ దుబాయ్ వెళ్లిపోయ ు.

అప్పటి నుండి ఒంటరితనాన్ని గీతాంజ భరించలేకుంది. కనీసం పిల్లలైనా వుండివుంటే కాలక్షేపం అయ్యేది. అదీ లేక యేసరికి ఈ ఒంటరితనం నరకం లాగ వుందామెకు.

శ్రీకాంత్ వారానికి రెండుసార్లు ఫోన్లు చేస నే వుంటాడు. అతని నుంచి ఫోను రావడం ఆలస్యం అయితే తనే ది. అదిగో అప్పుడు ఆమెకు కిరణ్‌తో పరిచయమైంది.

తమ ఫోన్ డెడ్ అయినప్పుడూ, లేదా లై సరిగ్గా కలవన ప్పుడూ ఆమె తమ అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లో వద్ద వున్న ఎస్టీడీ బూత్‌కు వెళ్ళేది. దాని ఓనరే కిరణ్.

అందంగా ఆకర్షణీయంగా వుంటాడతను గీతాంజలితో చాలా మర్యాదగా మాట్లాడేవాడు. ఎప్పుడూ దో ఒక నవల చదువుతూ వుండేవాడు. అతనితో కొద్దిగా ప రిచయం ఏర్పడ్డాక టైంపాస్ కోసం గీతాంజలి అతని వద్ద నుంచి వలలు తీసుకెళ్లి చదివి ఇచ్చేసేది.

అలా వారి పరిచయం పెరిగి స్నేహంగా ారింది. పరాయి పురుషుడితో స్నేహం ఎక్కడికి దారి స్తుందో ఆలో చించలేదామె. మనసులో ఎలాంటి తప్పుడు లోచన లేకపో వడం వల్ల ఆమె అంత దూరం ఆలోచించలే

అవివాహితుడైన కిరణ్ మాత్రం ఆమెపై మోహం పెంచుకున్నాడు.

ఒకరోజు-

గీతాంజలికి కిరణ్ ఒక గిఫ్ట్‌ప్యాక్ తెచ్చి ఇచ్చాడు.

''ఏమిటిది?'' ఆశ్చర్యంగా అడిగిందామె.

''ఇవాళ నా బర్త్‌డే, అందుకే చిన్న గిఫ్ట్'' అన్నాడు.

''అదేమిటీ? నీ బర్త్‌డే అయితే నేను నీకు గిఫ్ట్ ఇవ్వాలి కానీ నువ్వు నాకు ఇవ్వడం ఏమిటి?

''స్నేహితుల మధ్య నువ్వే ఇవ్వాలి, నేనే వ్వాలి అని రూల్స్ వుండకూడదు. మంచి మనస్సు ఎవరి చ్చినా తీసుకోవాలి'' అంటూ దాన్ని అందిం డు.

''ఏనీహౌ! హ్యాపీ బర్త్‌డే'' అని విషెస్ చె తన ఫ్లాటుకొచ్చి ఆ ప్యాక్‌ను ఓపెన్ చేసింది.

అందులో పసుపు పచ్చని అడవిపూల డి ్ వున్న తెల్లని చీర!

ఆ చీర చాలా బాగా నచ్చిందామెకు. 'కిర సెలక్షన్ ఈజ్ ఫెంటాస్టిక్' అనుకొంది.

చీరతోపాటు అందులో ఒక లెటర్ కూడ వుండ టంతో కుతూహలంగా దాన్ని విప్పింది.

అందులో-

*గీతగారూ! నాకు ప్రత్యేకంగా స్నేహితులం ూ ఎవ్వరూ లేరు. నా అదృష్టం కొద్దీ మీలాంటి మంచి వ్య తో స్నేహం కుదిరింది. ఈసారి నా పుట్టిన రోజును కేవ మీతో జరు పుకోవాలని ఆశపడుతున్నాను. రాత్రి హోటె ప్రియత మ్‌లో మీతో కలిసి డిన్నర్ చేయదలిచాను. ష్టమైతే*



# తపూర్ ఛటర్జీ ముచ్చట్లు

★ ఫెమినా మిస్ ఇండియా-2001 కాంటెస్ట్‌లో నేను టాప్ త్రీలో లేనని బాధపడను.

★ ఎన్నో ర్యాంప్ షోలు ఇచ్చాను.

★ లాక్మే, కాంప్లాన్, డెనిమ్‌లకు గత మూడున్నరేళ్లుగా మోడల్‌గా చేస్తున్నాను.

★ రెండేళ్ల క్రితమే నాకు యాష్‌చోప్రా దగ్గరనుంచి ఆఫర్ వచ్చింది.

★ షర్మిలా టాగూర్, కాజోల్, సుస్మితా సేన్ లాంటి బెంగాలీ తారలందరూ నాకిష్టం. జయాబచ్చన్ అంటే ఇంకా యిష్టం.

★ అదేమిటో ఫెమినా కాంటెస్ట్‌లో పాల్గొన్నాక అందరూ నన్ను చూసి పారిపోతున్నారు. ఏ బోయ్ ఫ్రెండూ దగ్గరకి రావటం లేదు.

ఇవండీ తపూర్ ఛటర్జీ ముచ్చట్లు. మరోసారి మరిన్ని కొసరుదాం!

-రాధ

*ఈ చీర కట్టుకుని రాత్రికి ప్రియతమ్‌కు రాగలరు.*

*ఇట్లు*

*-కిరణ్.*

వెళ్ళాలా వద్దా అని సంకోచించలేదామె. ఒక ఫ్రెండ్ తన పుట్టిన రోజునాడు ప్రేమతో తనను డిన్నర్‌కు పిల్చాడు, వెళ్ళక పోతే బాధపడతాడు అనే వుద్దేశంతో అతనిచ్చిన చీర కట్టుకుని అతను రమ్మన్న హోటల్‌కు వెళ్లింది.

కిరణ్ ఆనందానికి అవధుల్లేవు! ఇద్దరూ డిన్నర్ తీసుకున్నారు. ఎన్నో విషయాలు మాట్లాడుకున్నారు. అందులో కొన్ని పర్సనల్ విష యాలు కూడా వున్నాయి.

ఆమె మాటలను బట్టి ఆమె ఒంటరితనం ఫీలవుతోందని ఇట్టే గ్రహించాడతను.

ఒకసారి షాపింగ్‌కని వెళ్లి వచ్చిన గీతాంజలి తన ఫ్లాట్‌లోకి వెళ్లేం దుకు అపార్ట్‌మెంట్ లిఫ్ట్ ఎక్కింది. ఆమె వెనుకనే కిరణ్ కూడా లిఫ్ట్‌లో దూరాడు. అప్పుడు అందులో వాళ్ళిద్దరే వున్నారు. లిఫ్ట్ ద్వారం మూసుకుంది. పైకి కదలనారంభించింది.

''ఎక్కడికి?'' ఫ్యాను గాలికి ముఖం మీద పడుతున్న ముంగురులను వెనక్కు జరుపుకుంటూ అడిగింది గీతాం జలి.

''నాలుగో ఫ్లోర్‌లో వున్న సుబ్బారావు దగ్గర నుంచి బ్యాలెన్స్ బిల్లుల పేమెంట్ రావాలి, దానికోసం వెళుతు న్నాను'' ఎత్తయిన ఆమె ఎదవంక ఆకలిగా చూస్తూ అన్నాడు.

లిఫ్ట్ సెకండ్ ఫ్లోర్ దాటింది. సడెన్‌గా పవర్ కట్ అయి లిఫ్ట్ ఆగిపోయింది!

లోపల గాఢాంధకారం అలుముకుంది.

గీతాంజలికి అసలే చీకటంటే భయం. ''ఓ గాడ్...'' అంది.

ఇక ఏమాత్రం ఆలస్యం చేయలేద తను.

ఆమె నడుము చుట్టూ చేయివేసి దగ్గరగా లాక్కున్నాడు. ఒక్క క్షణం ఆమె మైండ్ బ్లాంక్ అయింది. ఏం జరుగుతుందో అర్థం కాలేదు. ఆమె తేరుకునే అవకాశం ఇవ్వకుండా పెదాలందుకున్నాడు.

అప్పుడే అపార్ట్‌మెంట్‌లో వున్న జనరేటర్ పనిచేయడం ప్రారంభించడంతో లిఫ్ట్ మూడో ఫ్లోర్‌కు చేరుకుంది.

లిఫ్ట్ తలుపు తెరుచుకుని ఆమె గబగబా తన ఫ్లాట్‌లోకి జొరబడింది. అతను కూ ఆమె వెనకాలే వెళ్ళాడు కానీ ఆమె విసురుగా తలుపేసేసింది. తలుపు కొట్టే ర్యం చేయలేక వెనుదిరిగాడతను.

స్వేదంతో ఆమె ముఖం మీద ముత్యాలు ొడ్డాయి. అది భయమో లేక తప్పు చేయబోయానన్న భావనో తెలీదు కొన్ని క్షణాల వరకూ. ఆమె శరీరంలో ప్రకంపనలు తగ్గలేదు. యింత జరిగినా ఆమెకు రణ్ మీద కోపం రాలేదు!

అదే విచిత్రం!!

★★★

తలుపు మీద చప్పుడైతే వెళ్ళి తలుపు తీసిం గీతాంజలి.

ఎదురుగా కిరణ్!

ఆమె అనుమతితో పనిలేనట్టు లోపలికొచ్చి తలుపేసేశాడు.

ఆమె అవాక్కయి అలాగే చూస్తు నిలబడి యింది. అతను అమాంతం ఆమెను చేతుల్లో ఎత్తుకున్నాడు. అప్రయత్నం ే అతని మెడ చుట్టూ చేతులు వేసిందామె.

ఆమెనలాగే తీసుకెళ్ళి బెడ్‌మీద పడవేశాడు ఆమె మెడవంపు మీద నాలుకతో చక్కిలిగింతలు పెట్టాడు. ఆమె అతనికి సహక ంచడమూ లేదు, అడ్డు చెప్పడమూ లేదు. ఆమె చీరను లాగేశాడు. అ లాగడంలో టేబుల్ ల్యాంప్ పక్కనున్న శ్రీకాంత్ ఫొటో ందపడి దాని గాజు ఫ్రేము పగిలిపోయింది. ఆ శబ్దానికి అట చూసిన గీతాంజలి గాజు ముక్కల మధ్య నవ్వుతున్న భర్త ఫొ ో కనిపించింది.

తన శరీరంలోని బలమంతటినీ చేతుల్లోకి తెచ్చుకుని తనమీదున్న అతణ్ణి దూరంగా నెట్టి సింది. వూహించని ఆ పరిణామానికి ఖిన్నుడై ఆమె వైపు చూశాడతను.


ఆమె లేచి చీరందుకుంటూ ''కిరణ్ ప్లీజ్ వెళ్ళిపో'' అంది. కానీ వినే స్థితిలో లేడతను.

''గీతా ప్లీజ్ ఈ ఒక్కసారికీ కాదనకు'' అ ూ ఆమెను వెనుక నుంచి కౌగిలించుకున్నాడు.

''వదులు! నేను నా భర్తకు ద్రోహం చేయ ను'' అంటూ గింజుకుంటోందామె.

''ఆ బుద్ధి ముందుండాలి! అలాంటి దాని అనవసరంగా నన్నెందుకు రెచ్చగొట్టావు? ఇంతదూర వచ్చాక నేను వూరుకోలేను'' అంటూ ఆమెను నేలమీదకు ోసి మీదపడ్డాడు తను.

''వదులు వదుల్రా... నీకు దండం పెడ ు నన్నొది లేయ్...'' అని నిద్రలో గీతాంజలి అరుస్తుం వాళ్ళ పని మనిషి రంగమ్మ వచ్చి-




''అమ్మా అమ్మా... ఎందుకు నిద్రలో అలా అరుస్తున్నావు? పీడకల ఏమైనా వచ్చిందా?'' అనేసరికి మేలుకుంది గీతాంజలి!

ఆమె ముఖమంతా స్వేద బిందువులు. భయంతో గుండెలు ఎగిరెగిరి పడుతున్నాయి.

రంగమ్మ మంచినీళ్ళు తెచ్చిస్తే దాన్ని గట గటా త్రాగేసి వాల్‌క్లాక్ వైపు చూసింది.

సమయం పది కావస్తోంది. కిరణ్ రావడానికి ఇంకో గంట టైముంది.

''రంగమ్మా ఈ రాత్రికి మా ఫ్రెండ్ ఇంట్లో పడుకుందాం పద'' అంది గీతాంజలి.

రంగమ్మ మారు మాట్లాడకుండా బయల్దేరింది.

★★★

కిరణ్‌ను ఎలా వదిలించుకోవాలో అర్థం కాక మరుసటి రోజు కూడా ఆమె ఫ్రెండ్ ఇంట్లోనే వుండిపోయింది. తర్వాత పుట్టింటికి వెళ్ళిపోయింది. వారం తర్వాత శ్రీకాంత్ రావడం ఆమెకు పెద్ద సర్‌ప్రయిజ్.

''గీతా! నీకు దూరంగా వుండలేక వచ్చేశాను. ఈ రాత్రికే మనం వైజాగ్ వెళ్ళిపోదాం. అక్కడ నా ఫ్రెండ్ రామారావు వున్నాడు. నేను వారం క్రితమే అతన్తో మాట్లాడి మనకో ఇల్లు చూడమని చెప్పాను. మనం అక్కడే ఏదన్నా బిజినెస్ మొదలు పెడదాం'' అన్నాడు భార్యతో.

★★★

కొత్త ఇంట్లో భర్త కౌగిలిలో కరుగుతోంది గీతాంజలి. కిరణ్ మాత్రం తాళం వేసివున్న ఆమె ఫ్లాట్ వైపు ఆశగా చూస్తూనే వున్నాడు.

★★★

''రంగమ్మా! సమయానికి నువ్వు ఫోన్ చేసి నన్ను హెచ్చరించావు కాబట్టి నేను నా భార్యని దక్కించుకోగలిగాను. ఇందులో ఆమె తప్పులేదు. శృంగారపు రుచి చూపించి ఒంటరిగా వదిలి వెళ్ళడం నాదే తప్పు. అందుకే ఆమె మీద నాకు వున్న ప్రేమ ఏమాత్రం తగ్గలేదు. తగ్గదు కూడా'' అని కృతజ్ఞతలు చెప్పుకున్నాడు శ్రీకాంత్. ☆

## చీ చీ భయ్యా గోవిందా!

ఈమధ్య గోవిందాని ఎక్కడ చూసినా ప్రీతీ జింతా 'చీ చీ భయ్యా' అని పిలుస్తోందిట. గోవిందాకి ఒళ్ళు మండిపోతోందిట. గట్టిగా వార్నింగ్ ఇచ్చినా, నవ్వేసి, తేలిగ్గా తీసుకుని మళ్ళీ అలాగే పిలుస్తోందిట ప్రీతీ జింతా. ఈమె అలా పిలవడం చూసి అందరూ అలానే పిలుస్తున్నారట. ఇంతకీ ప్రీతీ 'భయ్యా' అని పిలుస్తోందని కోపమా? లేక చీ చీ అనేస్తోందని దిగులా? ఏమో?

-రాధ

